TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్


ADAAB CYBERABAD

సంపుటి : 1 సంచిక : 01 | ఎడిటర్ : శివ కుమార్ బివిఎస్ | ఆదివారం, జూన్ 14, 2026 | పేజీలు : 4 వెల రూ : 5

# గగనతల రక్షణ వ్యవస్థకు ఎయిర్‌ఫోర్స్ చాలా కీలకం

**- దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు హాజరైన రాజ్‌నాథ్‌సింగ్**

**- పరేడ్‌లో ఆకర్షణగా నిలిచిన సుఖోయ్, సూర్యకిరణ్, సారంగ్ విన్యాసాలు**



హైదరాబాద్: దేశ రక్షణ కోసం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రివ్యూయింగ్ ఆఫీసర్‌గా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌సింగ్ మాట్లాడారు. గగనతల రక్షణ వ్యవస్థకు ఎయిర్ ఫోర్స్ చాలా కీలకమని పేర్కొన్నారు. యుద్ధంలో సాంకేతిక వినియోగం చాలా పెరిగిందని, సాంకేతిక వినియోగాన్ని అధికారులు అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌లో ఎయిర్ వారియర్స్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ ప్రస్తుత టెక్నాలజీ ప్రపంచంలో అనునిత్యం అప్రమత్తంగా ఉండాలన్నారు.

అవార్డులను ప్రదానం చేసిన మంత్రి : అంతకుముందు ఎయిర్‌ఫోర్స్, నేవీ, కోస్ట్ గార్డ్ ట్రైనీలకు వింగ్స్, బ్రెవెట్స్‌ను రాజ్‌నాథ్‌సింగ్ అందజేశారు. పరేడ్‌లో సుఖోయ్, సూర్యకిర ణ్, సారంగ్ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తొలి ఎన్‌డీఏ మహిళా క్యాడెట్ల కమిషనింగ్‌కు ఎయిర్‌ఫోర్స్ అకాడమీ వేదిక అయ్యింది. మెరిట్‌లో అగ్రస్థానంలో నిలిచిన క్యాడెట్లకు ప్రెసిడెంట్స్ ప్లాక్ అవార్డులను రక్షణమంత్రి ప్రదానం చేశారు. ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ఎయిర్‌చీఫ్ మార్షల్ ఎ.పి.సింగ్ నేతృత్వంలో ఫ్లైపాస్ట్, ఎయిర్‌ఫోర్స్, నేవీ, కోస్ట్ గార్డ్ ట్రైనీలకు వింగ్స్, బ్రెవెట్స్ అందజేశారు. వియత్నాం ట్రైనీలకూ శిక్షణ పూర్తి ధ్రువపత్రాల ప్రదానం చేశారు. పరేడ్ ప్రారంభంలో ఆకాష్‌గంగా, ఎయిర్ వారియర్ డ్రిల్ టీమ్ విన్యాసాలు ప్రదర్శించారు.'గగనతల రక్షణ వ్యవస్థకు ఎయిర్‌ఫోర్స్ చాలా కీలకం. ఆపరేషన్ సింధూర్‌లో ఎయిర్ వారియర్స్ కీలక పాత్ర పోషించారు. దేశ రక్షణ కోసం ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. యుద్ధంలో సాంకేతిక వినియోగం చాలా పెరిగింది. సాంకేతిక వినియోగాన్ని అధికారులు అందిపుచ్చుకోవాలి. ఈ టెక్నాలజీ ప్రపంచంలో అనునిత్యం అప్రమత్తంగా ఉండాలి" - భద్రతలో సీఐఎస్ఎఫ్ పాత్ర అత్యంత కీలకం : హైదరాబాద్‌లోని సీఐఎస్ఎఫ్ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీలో నిర్వహించిన పాసింగ్ అవుట్ పరేడ్ ఆకట్టుకుంది.

# మీనాక్షి నటరాజన్‌పై ఎలాంటి కేసు లేదు



హైదరాబాద్, జూన్ 13: మీనాక్షి నటరాజన్ విషయంలో బీజేపీ తీరు చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా? లేక నియంత దేశంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఏమీ లేదని.. నోటీసు మాత్రమే ఉందని స్పష్టం చేశారు. రాజ్యసభలో బలం పెంచుకోవాలని కుట్రకు పూనుకున్నారని ఆరోపించారు. గాంధేయవాది, నిజాయతీకి నిలువుటద్దం మీనాక్షి నటరాజన్ అని పీసీసీ చీఫ్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆఫీసు కల్పించుకుని కేసును తప్పుదోవ పట్టించిందని ఆరోపించారు. ఈ విషయంలో ఉరి వేసినా తప్పులేదన్నారు. ప్రధాని నియంతలా వ్యవహరించడం శోచనీయమన్నారు. సుప్రీంకోర్టులో కూడా న్యాయం జరగలేదన్నారు. బీజేపీ ఫాసిస్టు విధానాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మీనాక్షి తనకు సోదరి లాంటివారన్నారు. 24 గంటల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా స్పందించకపోవడం విచారకరమని తెలిపారు. మీనాక్షిని బలి చేశారని.. ఆమె విషయంలో కొంతమంది బీజేపీ నేతలు సానుభూతి తెలిపినట్లు తెలిసిందని మహేశ్ అన్నారు. బీజేపీ నేతలు దిగజారి ప్రవర్తిస్తున్నారని విమర్శలు గుప్పించారు. లీకు వీరులు.. గ్రీకు వీరులు ఉంటే సీఎం సమగ్రంగా విచారిస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కి తమపై బురద జల్లుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విభేదాలు సహజమని... ప్రవర్తించడం బాధాకరమని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మంచిర్యాలలో సింగరేణి కారుణ్య నియామకాలు.

**- 335 మందికి ఆర్డర్లు అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి**



మంచిర్యాల, జూన్ 13: మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి డిపెం డెంట్ కార్మికుల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఇవాళ కోలాహ లంగా జరిగింది. సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన 335 మంది డిపెండెంట్ కార్మికులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరై నియామక పత్రా లను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. సింగరేణి సంస్థ తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ లాంటిదని, కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ప్రక్రియను వేగవంతం చేసి, బాధిత కుటుంబాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ఉద్యోగా లు సాధించిన యువత క్రమశిక్షణతో పనిచేసి సింగరేణి పురోభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సింగరేణిని మరింత లాభాల బాటలో నడిపించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూనే, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ ఇచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్మిక కుటుంబాల హక్కులను కాపాడటంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్), స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్యేలు మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, గడ్డం వినోద్, గండ్ర సత్యనారా యణతో పాటు సింగరేణి ఉన్నతా ఓధికారులు, కార్మిక సంఘాల నాయ కులు, కార్మిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే అమెరికా-ఇరాన్ శాంతి ఒప్పందం



అమెరికా : దాదాపు 3 నెలలకుపైగా పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొనగా ఎట్టకేలకు దీనికి ఎండ్ కార్డ్ పడేలా కనిపిస్తోంది. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం మరో 24 గంటల్లో ఖరారయ్యే అవకాశం ఉందని పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ తాజాగా ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా ఇరాన్ మధ్య చర్చలు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, ఒప్పందం ఖరారైన వెంటనే డీల్‌పై ఎలక్ట్రానిక్ విధానంలో సంతకాలు జరిగేలా పాకిస్థాన్ ఏర్పాట్లు చేస్తున్నట్లు షరీఫ్ తెలిపారు. దీనికి సంబ ంధించి ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "శాంతి ఒప్పందానికి మేం ఎప్పుడూ ఇంత దగ్గరగా రాలేదు. మరో 24 గంటల్లోనే ఒప్పందం ఖరారయ్యే అవకాశం ఉంది.

# భారీ వర్ష సూచన..

## హై అలర్ట్ ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 13: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో 'హై అలర్ట్' ప్రకటించాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని ఆదేశించారు. వర్షాల వల్ల నగరవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యుద్ధ ప్రాతిపదికన సత్వర చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వాతావరణ శాఖ అందించే వర్ష సూచన వివరాల ఆధారంగా అధికారులు ముందస్తు ప్రణాళికలతో సిద్ధం కావాలని సీఎం సూచించారు. నగరంలో సాధారణంగా రోడ్లపై నీరు నిలిచే ప్రాంతాలు, లోతట్టు, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ముందస్తుగానే అత్యవసర బృందాలను మోహరించాలని ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయం అవసరంఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉండాలంటే వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పోలీస్, ట్రాఫిక్ పోలీస్, మున్సిపల్ , హైడ్రా , విద్యుత్ శాఖ , వాటర్ బోర్డ్ సహా ఇతర అన్ని సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఒకరితో ఒకరు సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. ఈ క్రమంలోనే చీఫ్ సెక్రటరీ డీజీపీ స్పెషల్ సీఎస్‌లతో పాటు నగరానికి చెందిన సీనియర్ అధికారులందరితో యుద్ధ ప్రాతిపదికన సమీక్షలు నిర్వహించి, తక్షణ రక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటం, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

# సర్' పేరుతో అసలైన ఓట్లను తొలగిస్తే ఊరుకోం.



రాజన్న సిరిసిల్ల, జూన్ 13 :ద తెలంగాణలో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. 'సర్' ప్రక్రియను బీఆర్ఎస్ సీరియస్‌గా తీసుకుంటుందని స్పష్టం చేశారు. (శనివారం) రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్‌లాగా దొంగ ఓట్లతో గెలవాలని తాము అనుకోమని కేటీఆర్ తేల్చిచెప్పారు. రైతుభరోసా వేయకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ రైతన్నలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. 420 హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించారని ఎద్దేవా చేశారు. 'సర్' పేరుతో దొంగ ఓట్లతో అసలైన ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం



హైదరాబాద్, జూన్ 13 : తెలంగాణలో సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసులో (ప్రత్యేక దర్యాప్తు బృందం) విచారణ వేగవంతం చేసింది. ఈ దర్యాప్తులో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్టేట్‌మెంట్‌ను (శనివా రం) అధికారులు రికార్డ్ చేశారు. 2023 ఎన్నికల సమయంలో తన ఫోన్ ట్యాప్ అయిన ట్లు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన విష యాన్ని పోలీసులు దర్యాప్తులో భాగంగా నమోదు చేసుకున్నారు. ఈ మేరకు సిట్ బృం దం ఆయన నివాసానికి వెళ్లి వివరణ తీసుకుని స్టేట్‌మెంట్ రికార్డ్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై జరుగుతున్న విచారణలో ఇది కీలక పరిణామంగా భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్లు వచ్చిన ఆరోపణలపై సిట్ అధికారులు విస్తృతంగా ఆధారాలు సేకరిస్తున్నారు. అదే సమయంలో ఈ కేసులో మరికొంతమంది కీలక నేతలకు కూడా నోటీసులు జారీ చేశారు. ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత అంజన్ కుమార్ యాదవ్‌లకు సిట్ అధికారులు నోటీసులు పంపించారు. విచారణకు హాజరుకావాలని సూచించారు.

# వీబీజీ రాంజీ స్కీంపై కేంద్రానికి వ్యతిరేకంగా లేఖ రాస్తాం



హైదరాబాద్, జూన్ 13: కేంద్రం జులై 1వ తేదీ నుంచి అమలు చేయాలని తలపెట్టిన వీబీజీ రాంజీ స్కీం పట్ల నిరసన తెలపాలని తమ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తమ నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని తెలిపారు. వీబీజీ రాంజీ స్కీంను వ్యతిరేకిస్తూ ఇప్పటికే అసెంబ్లీలో తీర్మాణం చేశామని ప్రస్తావించారు. ఈ లేఖలో పొందుపర్చాల్సిన అంశాలపై పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్, కమిషనర్ దివ్య దేవరాజన్, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మీ, జాయింట్ కమిషనర్ నరసిం హులు, ఇతర అధికారులతో ప్రజాభవన్‌లో మంత్రి సీతక్క(శనివారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీకి అవసరమైన నిధుల్లో కనీసం 60 శాతం నిధులు కేంద్రం నుంచి రావాలన్నా నూతన స్కీంను అమలు చేయక తప్పదని అధికారులు సూచించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు నూతన పథకం అమలుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నాయని అధికారులు తెలిపారు. కేబినెట్‌లో చర్చించిన తర్వాతే తుది నిర్ణయం..ఈ సందర్భంగా మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. ఇతర రాష్ట్రాల్లో నూతన పథకంపై అవలంభిస్తున్న విధానంపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు. నూతన పథకం అమలుపై కేబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డిమాండ్‌కు అనుగుణంగా కాకుండా.. నార్మెటివ్ పద్ధతిలో పని దినాలు కేటాయించే విధానాన్ని సవరించాలని కోరారు. వ్యవసాయ సీజన్‌లో 60 రోజుల పాటు ఉపాధికి బ్రేక్ ఇవ్వాలన్న క్లాజ్‌ను తొలగించాలని అన్నారు. పంట సీజన్ కాలంలో వర్షాలు విస్తారంగా కురుస్తాయని వివరించారు. ఆ సమయంలోనే వన మహోత్సవాలు, మొక్కలు నాటే కార్యక్రమాలను ఉపాధి హామీ ద్వారా చేపడుతామని తెలిపారు.

ఆదివారం,
జూన్ 14, 2026

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ.. ఫైన్ విధించిన న్యాయస్థానం

**హైదరాబాద్ :** చెరువుల సంరక్షణ, అక్రమ కట్టడాల కూల్చివేతలతో హాట్ టాఫిక్‌గా మారిన హైడ్రాకు ఈసారి న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేయడం, గడువులోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హైదరాబాద్ వెంగళరావునగర్‌లో సర్వే నం.45లోని రెండెకరాల వివాదాస్పద భూమికి సంబంధించి కౌంటర్లు దాఖలు చేయాలన్న ఆదేశాలు అమలు చేయని కారణంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెనాల్టీ మొత్తాన్ని ప్రధాన న్యాయమూర్తి సహాయ నిధికి చెల్లించిన తరువాతే వారి కౌంటర్లను రికార్డుల్లోకి స్వీకరించాలని హైకోర్టు రిజిస్ట్రీని స్పష్టంగా ఆదేశించింది.ఈ వివాదానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. వెంగళరావునగర్‌లోని సర్వే నం.45 పరిధిలోని భూమిపై గతంలోనే స్టేటస్ కో కొనసాగించాలంటూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలు అమలులో ఉన్నప్పటికీ మార్చి






18న హైడ్రా బృందాలు అక్కడికి చేరుకుని కాంపౌండ్ వాల్‌ను కూల్చివేయడమే కాకుండా.. అది హైడ్రా పరిధిలోని భూమి అంటూ బోర్డులు ఏర్పాటు చేశాయి. కోర్టు ఆదేశాల ఉల్లంఘనను సవాలు చేస్తూ బాధితుడు మహమ్మద్ షఫహతుల్లా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనికి సంబంధించి గతంలో వేర్వేరుగా దాఖలైన పిటిషన్‌లపై విచారణ జరిపిన జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్.. ఆరోపణలపై పూర్తి వివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని హైడ్రాను ఆదేశించారు. అయినప్పటికీ హైడ్రా స్పందించకపోవడంతో గత ఏప్రిల్ 8న చివరిగా మరో అవకాశం ఇచ్చారు. తదుపరి విచారణ నాటికి కౌంటర్లు వేయకపోతే హైడ్రా కమిషనర్ వ్యక్తిగతంగా కోర్టుకునాటికి కౌంటర్లు వేయకపోతే హైడ్రా కమిషనర్ హాజరుకావాల్సి ఉంటుందని కూడా అప్పట్లో హెచ్చరించారు. ఇటీవల ఈ అంశం మళ్లీ న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ వద్దకు విచారణకు వచ్చింది. ఈసారి కూడా హైడ్రా తరఫున సరైన సమాధానం రాకపోవడంపై న్యాయమూర్తి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే, హైడ్రా తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ తాము ఇప్పటికే కౌంటర్లు దాఖలు చేశామని.. అవి ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నాయని కోర్టుకు వివరించారు. దీనిపై న్యాయమూర్తి స్వయంగా పరిశీలించగా.. హైడ్రా దాఖలు చేసిన కౌంటర్లలో అనేక లోపాలు ఉండటం వల్ల, సాంకేతిక కారణాలతో రిజిస్ట్రీ వాటిని ముందే తిరస్కరించిందని తేలింది.న్యాయస్థానం ఇచ్చిన గడువులను, హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం సమర్థనీయం కాదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. దీంతో ఈ పిటిషన్‌లపై తుది విచారణను ఈ నెల 15కు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అదే సమయంలో హైడ్రా కమిషనర్‌కు రూ.50 వేల జరిమానా విధిస్తూ సదరు మొత్తాన్ని సీజే సహాయ నిధికి జమ చేసి ఆ రశీదును సమర్పించిన తర్వాతే వారి కౌంటర్లను అధికారికంగా స్వీకరించాలని రిజిస్ట్రీకి కఠిన ఆదేశాలు జారీ చేశారు.

# జిల్లా మంత్రులు ఇద్దరు అసమర్థులే



**నల్గొండ :** జిల్లాలో ఉన్న ఇద్దరు మంత్రులు అసమర్థులేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. జిల్లాకు సీఎం ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వ లేదని, నిధుల సాధనలోనూ జిల్లా మంత్రులు విఫలం చెందారని దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ప్రత్యేక ఓటర్ జాబితా పరిశీలన , పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ బూత్ ఏజెంట్లు ప్రతి రోజు బీఎల్‌వోతో పాటే ఇల్లులు తిరుగుతూ అన్ని పరిశీలించాలని సూచించారు. అందరి ఓట్లు కాపాడేలా పకడ్బందీగా పని చేయాలని, అనుమానం వస్తే వెంటనే ఆర్డీవోకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేయాలని సూచించారు.ఈ నెల 17న పెద్ద స్కామ్ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నల్గొండకు వస్తున్నాడని తెలిపారు. హ్యాంరోడ్లు అన్ని వట్టివేనని, కమిషన్ల కోసమే హంగామా సృష్టిస్తున్నారని విమర్శించారు. కోతల వెంకట్ రెడ్డి ప్రజలను మోసం చేసేందుకు డ్రామాలు అడుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నల్గొండకు వచ్చిన ప్రతిసారి నిధులిచ్చి అభివృద్ధి చేశారని , మెడికల్ కాలేజీలు, భగీరథ పథకం, రూ.1300 కోట్లతో నల్గొండ పట్టణం అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.యితే ఇద్దరు మంత్రులు స్కామ్ లు, మిల్లర్ల వద్ద మూడుపులు తీసుకుంటూ చేస్తూ ఆరోపించారు.పోయేలా ఉన్న మంత్రి పదవిని కాపాడుకునేందుకు కోమటిరెడ్డి రేవంత్‌ను కాకా పెట్టేందుకు సభ పెడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు.తన తమ్ముడికి పదవి వచ్చి తన పదవి పోయేలా ఉందని,అందుకే హడావుడి చేస్తూ షో పుటప్ చేస్తున్నారని విమర్శించారు.

# శేరిలింగంపల్లి కాంగ్రెస్‌లో ముసలం సీఎం సమావేశంతో బయటపడిన అసంతృప్తి

**శేరిలింగంపల్లి జోన్ , జూన్ 12:** శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలు రోజురోజుకు ముదురుతున్నట్లు కనిపి స్తోంది. ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశం అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తల మధ్య అసంతృప్తి బహిర్గ తమైందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్కడం లేదని, ఎన్నికల సమ యంలో పార్టీ అభ్యర్థి విజయానికి శ్రమించిన వారిని పక్కనబెట్టి, గతంలో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి పరోక్షంగా కారణమైన వ్యక్తులకు ప్రాధాన్యం పెరుగుతోందని కొందరు నేతలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.ప్రత్యేకంగా ఇటీవల జరిగిన ముఖ్యమంత్రి సమావేశంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘకాలంగా సేవలందించిన పలువురు నాయకులకు తగిన ప్రాధాన్యం లభించలేదని, అయితే ఇతర పార్టీల నుంచి ఇటీవల చేరిన వారికి అధిక ప్రాధాన్యం దక్కిందనే అభిప్రాయం పార్టీ శ్రేణుల్లో



వ్యక్తమవుతోంది. దీంతో అసలు కాంగ్రెస్ నాయకుల్లో అసంతృప్తి పెరిగినట్లు తెలుస్తోంది. ఇక శేరిలింగంపల్లి రాజకీయ సమీకరణల్లో ఇటీవల చోటుచేసుకున్న మార్పులు కూడా చర్చనీయాంశంగా మారాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన ఎమ్మెల్యే, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరడం తెలిసిందే. అయితే రానున్న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం ఎవరికి దక్కుతుందనే అంశంపై ఇప్పటికే అంతర్గత మొదలైందనే ప్రచారం జరుగుతోంది.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ సూపర్ గిఫ్ట్

**హైదరాబాద్ :** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం విజయవంతమైన 12 ఏళ్ల పాలనా స్ఫూర్తిని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్వచ్ఛ పాఠశాల అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పరిశుభ్రంగా ఉండేలా శుభ్రతా చర్యలు చేపట్టారు. ఈ పిలుపులో భాగంగా ఇవాళ ఉదయం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కేంద్రమంత్రి చేరుకున్నారు.అక్కడ ఆయన స్వయంగా చీపురు పట్టి తరగతి గదులను ఊడ్చారు. ఆపై వాటర్ పైపు చేతబట్టి బెంచీలు, టేబుళ్ల కింద ఉన్న దుమ్ము, ధూళిని కడిగిపారేశారు. క్లాస్ రూమ్‌లోని మూలమూల కు వెళ్లి మగ్గు, బకెట్ సహాయంతో క్లీన్ చేసి గదులను అద్దంలా మెరిపించారు. మంత్రి స్వయంగా బడిని శుభ్రం చేయడం చూసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆశ్చర్యపోయారు. బండి సంజయ్ ఇచ్చిన



పిలుపుతో నియోజ కవర్గవ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు తమ సొంత ఖర్చులతో చీపుర్లు, బకెట్లు కొనుగోలు చేసి ప్రభుత్వ స్కూళ్లను శుభ్రం చేసే మహా యజ్ఞంలో భాగస్వాములయ్యారు. దీనికోసం ముందురోజే నియోజకవర్గంలో టిఫిన్ బైఠక్ నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేశారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ వాతావరణాన్ని చూడకూడదన్నారు. దేశవ్యాప్తంగా మోదీ 12 ఏళ్ల పాలనపై ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. కానీ కరీంనగర్‌లో వినూత్నంగా మన పిల్లలు చదువుకునే బడులను బాగు చేసుకోవా లని సంకల్పించామన్నారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమానికి టీచర్లు, విద్యార్థులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా సహకరిస్తున్నారన్నా రు. కేవలం శుభ్రం చేయడమే కాదు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడానికి ఎల్లుండి నుంచి గ్రామాలు, మండలాల్లో భారీ ర్యాలీలు నిర్వహించబోతున్నట్లు కేంద్రమంత్రి వెల్లడించారుటో డ్రైవర్‌-తో బండి సంజయ్ స్పెషల్ ముచ్చట్లుప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం మరిన్ని విప్లవాత్మక నిర్ణయా లు తీసుకోబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా.. టెన్త్ విద్యార్థులందరి విద్యాభారాన్ని తగ్గించేందుకు, తన కేంద్ర మంత్రి వేతనం నుంచి వారి పదో తరగతి బోర్డు పరీక్ష ఫీజులను పూర్తిగా తానే చెల్లిస్తానని బండి సంజయ్ ప్రకటన చేశారు. త్వరలోనే నియోజకవర్గంలోని స్కూళ్ల సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, కేంద్ర నిధుల ద్వారా వాటి ఎచర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

# 'ఫీజు రీయింబర్స్‌మెంట్' కొత్త జీవోలు సరే ఆలస్యమైతే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్న ప్రైవేటు కళాశాలలు

**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై ప్రభుత్వం కొ త్త నిబంధనలు తీసుకొచ్చింది. ఇకపై నేరుగా విద్యార్థుల అకౌంట్‌కే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని వేయనున్నట్టు స్పష్టం చేసింది. విద్యా ర్థి దరఖాస్తు చేసుకున్న తేదీకి అనుగుణంగా ఎప్పటిలోపు నిధులు విడుదల చేస్తారన్న అం శంపైనా నిర్ణీత షెడ్యూల్‌ని సైతం విడుదల చేసింది. ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్ విష యంలో ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్ట మైన విధానాలు అవలంబిస్తున్నట్టు పేర్కొం ది.పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించటమే లక్ష్యంగా సర్కారు తీసుకువచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై గత కొంతకా లంగా అటు విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశా లల యాజమాన్యాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వం కొత్త జీఓలతో చెక్ పెట్టింది. విద్యార్థులు, కళాశాలల యాజమా న్యాలకు కాస్త ఊరట కలిగిస్తూ జీఓ నెం 8, జీఎం నెం 9 తీసుకొచ్చింది. వీటి ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో కొత్త విధానం అమలు చేయనున్నట్టు ప్రకటించింది. మరి ఇవి ఏ మేరకు మేలు




చేస్తాయి ఫీజు రీయింబర్స్‌మెం ట్‌పై ఇంత పెద్ద చర్చ జరగటానికి ఉన్న కారణాలేమిటి అనే అంశాలను తెలుసుకుం దాం.యజమాన్యాలకు ఊరటనిచ్చిన ప్రభుత్వ జీవో : అందరికీ నాణ్యమైన, సమాన విద్యా అవకాశాలు ఉండాలన్న లక్ష్యంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారు. నాటి నుంచి రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణ ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తోంది. గత ఐదేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కావటం లేదంటూ పలుమార్లు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఆందోళన బాట పట్టాయి. ఇప్పటికే సుమారు రూ.8600 కోట్ల మెంట్‌బకాయిలు ఉన్నాయని ఇక 2026-27 విద్యా సంవత్సరానికి జీరో ఫీజుతో విద్యార్థులు కళాశాలలకు వస్తే తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందంటూ కోర్టు మెట్లెక్కాయి. దీంతో అటు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్న పరిస్థితి.ఈ ఏడాది ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యే నాటికి ఈ అంశంపై స్పష్టత వస్తుందా అనే అంశం సర్వత్రా చర్చనీయమైంది. ఒక వేళ ప్రభుత్వం పట్టు వీడకపోతే జీఓ నెంబర్ 7ని కొనసాగిస్తే ఏంటి పరిస్థితి అని విద్యార్థులు ఆందోళన చెందారు. కోర్టు నెల 24న ఇదే అంశంపై హియరింగ్ ఉండటంతో కోర్టు ఏం చెబుతుందని కళాశాలలు ఆందోళన చెందాయి. అయితే ఈ సమస్యకు చెక్ పెడుతూ ప్రభుత్వం కొత్త జీవోలను తీసుకొచ్చింది. జీఓ నెంబర్ 8, 9లను విడుదల చేసింది.ఫీజు రీయింబర్ంట్ నేరుగా విద్యార్థి ఖాతా : ఎంతో కాలంగా ఫీజు రీయింబర్స్‌మెంట్‌కి సంబంధించిన ఫీజుల విడుదల అంశంపై ప్రభుత్వం కొత్త జీవోల ద్వారా స్పష్టత ఇచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ కష్టాలకు చెక్ పెడుతూ ఇకపై ఏడాదికి మూడు సార్లు నిధులను విడుదల చేసేలా షెడ్యూల్?ని విడుదల చేసింది. విద్యార్థి అడ్మిషన్లు తీసుకున్న సమయం ఆధారంగా ఏ విద్యార్థికి ఎప్పుడు ఫీజు అందుతుందో స్పష్టత ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు ఇప్పటి వరకు కళాశాలల అకౌంట్లో వేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బును ఇకపై నేరుగా డీబీటీ విధానంలో విద్యార్థి ఖాతాలోనే వేయనుం ది. 2026 - 27 విద్యా సంవత్సరం నుంచే ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులందరికీ ఈ రూల్స్ వర్తించనున్నాయి.

# హైదరాబాద్‌లో కలకలం.. అక్రమంగా చొరబడ్డ ఏడుగురు బంగ్లాదేశీయులు అరెస్ట్

**హైదరాబాద్:** అక్రమంగా దేశంలోకి చొరబడిన ఏడుగురు బంగ్లాదేశ్ పౌరులను తెలంగాణ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజులరామారం హెచ్ఏఎల్ ప్రాంతంలో ఓ ఇంట్లో అద్దెకు ఉన్న వీరు.. అక్రమంగా నివసిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో జీడిమెట్ల స్టేషన్ ఎస్‌హెచ్ఓ తన బృందంతో కలిసి అక్కడకు చేరుకుని సోదాలు నిర్వహించడంతో... ఏడుగురు విదేశీయులు అక్కడ ఉన్నట్లు తేలింది. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు విచారించగా.. వారి దగ్గర ఎలాంటి పాస్‌పోర్టులు, వీసాలు ,ఇతర అధికారిక పత్రాలు లేవని వెల్లడయ్యింది.వీరంతా భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించి వివిధ ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్టు పోలీసులు వివరించారు. అక్రమ చొరబాటుదారులను మెదక్ జిల్లా జోగిపేటలోని డిపోర్టేషన్ సెంటర్‌కు పోలీసులు తరలించారు. అక్కడ నుంచి బంగ్లాదేశ్‌కు పంపే ఏర్పాట్లు చేస్తున్నారు. అదుపులోకి తీసుకున్నవారిలో నలుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ఈ




ఆపరేషన్‌లో ఎస్‌వోటీ కూకట్‌పల్లి జోన్ పోలీసులు పాల్గొన్నారు.గతంలోనూ అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను అదుపులోకి తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. గతేడాది ఆగస్టులో 20 మంది బంగ్లాదేశ్ పౌరులను పట్టుకుని సరిహద్దుల్లోని బీఎస్ఎఫ్ బలగాలకు తెలంగాణ పోలీసులు అప్పగించారు. అంతకు ముందు ఏప్రిల్‌లోనూ అక్రమంగా ప్రవేశించే బంగ్లాదేశీయులకు బర్త్ సర్టిఫికెట్ జారీ కేసులో ఆరుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. ఢాకా నుంచి అక్రమంగా కోల్‌కతా మీదుగా హైదరాబాద్‌కు వచ్చి స్థిరపడ్డ బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ హసిబుల్ కేసు విచారణలో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇద్దరు బంగ్లాదేశ్ పౌరులు సహా ఏడుగుర్ని అరెస్ట్ చేశారు.

# ప్రజలకు తాగునీటిని అందించడంలో కాంగ్రెస్ విఫలం


**అమీర్‌పేట :** బీఆర్ఎస్ మాజీ మంత్రి , సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్)నివారం అమీర్‌పేట డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తమ సమస్యల గోడును విన్నవించుకున్నారు. తమకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అధికారులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఏనాడు




త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడలేదని పేర్కొన్నారు. ప్రజల నిత్య అవసరాలను తీర్చుకోవడానికి నీరు తప్పనిసరని అలాంటిది నెలన్నర రోజులుగా డివిజన్ వాసులు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారని వెల్లడించారు.ప్రజల నల్లాలకు సరఫరా చేయడానికి లేని నీరు ట్యాంకర్ల ద్వారా చేసేందుకు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. హైదరాబాద్ నగర ప్రజలకు నీరు సరఫరా చేయలేమని ముఖ్యమంత్రి ప్రకటించి తమ అసమర్థతను వెల్లడించాలని డిమాండ్ చేశారు.

# పదవీ విరమణ వయసు 65 ఏళ్లకు పెంపు.

**హైదరాబాద్ :** ఉద్యోగుల, అధ్యాపకుల పదవీ విరమణ వయసు పెంపుదల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. రిటైర్మెంట్ వయసును నిర్ణయించడం లేదా పెంచడం అనేది పూర్తిగా ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని, చట్ట పరిధిని దాటి ఇందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని హైకోర్టు స్పష్టం చేసింది. ఉన్నత విద్యామండలి పరిధిలోని యూనివర్సిటీల ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయసును 60 నుంచి 65 ఏళ్లకు పెంచుతూ గతేడాది ప్రభుత్వం జారీ చేసిన జీవో 3ని తమకూ వర్తింపజేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్




యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు వేర్వేరుగా దాఖలు చేసిన 13 పిటిషన్లపై జస్టిస్ కె.శరత్ విచారణ జరిపి ఈ తుది తీర్పును ఇచ్చారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయ వాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ.. రాష్ట్రంలో మొత్తం 17 యూని వర్సిటీలు ఉండగా.. కేవలం ఈ మూడు యూని వర్సిటీలను వ్యవసాయ, వెటర్నరీ, హార్టిక ల్చర్ మినహాయించి మిగిలిన అన్ని వర్సిటీల్లో పదవీ విరమణ వయసును 65 ఏళ్లకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కోర్టుకు వివరించారు. ఒకే రకమైన విధ్యం త్తలు, విధులు నిర్వహిస్తున్న తమ పట్ల వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధమని వాదించారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఉన్నత విద్యామండలి పరిధిలోని వర్సిటీలకు మాత్రమే జీవో 3 వర్తిస్తుందని స్పష్టం చేశారు. వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖల పరిపాలనా నియంత్రణలో నడిచే ఈ మూడు ప్రత్యేక వర్సిటీలకు ఆ జీవో వర్తించదని వీటికి ప్రత్యేక నియామక, సేవా నిబంధనలు ఉంటాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరుపక్షాల సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కె.శరత్.. ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించారు. పదవీ విరమణ వయసు పెంపు విషయంలో కోర్టులు కొత్తగా చట్టాలు చేయలేవని ఈ విషయంలో ప్రభుత్వాలదే తుది నిర్ణయమని సుప్రీంకోర్టు పలు తీర్పుల్లో ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్ణయాలు పూర్తిగా ఏకపక్షంగా, రాజ్యాంగంలోని అధికరణ 14కు స్పష్టమైన విరుద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయస్థానాల ఉంటుందని పేర్కొన్నారు.

# అన్ని వర్గాలకూ నాణ్యమైన వైద్య సేవలు

**విజయవాడ, జూన్ 13:** అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి సత్య కుమార్ వెల్లడించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. నిన్న(శుక్రవారం) తిరుపతిలో జరిగిన బహిరంగ సభలో ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారన్నారు. రెండేళ్లలో ఆరోగ్య శాఖ పరంగా చేసిన అభివృద్ధి, ప్రణాళికలను ప్రజలకు చెబుతున్నామని తెలిపారు. అన్ని వర్గాలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఓపీ సేవల నుంచి వైద్య సేవల వరకు అన్నింటిలో సరికొత్త మార్పులు తెచ్చామని తెలిపారు. ఎవరు ఆస్పత్రికి వచ్చినా ఆ రికార్డును డిజిటల్ చేశామన్నారు.రెండేళ్లలో హెల్త్ సెక్టార్‌లో గణనీయమైన మార్పులు తెచ్చామని మంత్రి తెలిపారు. ప్రజలు ఈ సేవల ద్వారా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని గొప్పగా చెబుతున్నామన్నారు. ఇందుకు సహకారం అందజేసిన అధికారులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఆరోగ్య శాఖలో కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు పని చేస్తున్న అందరికీ



కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రజల్లో సంతృప్తికరమైన వాతావరణం నెలకొల్పామన్నారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషిస్తోందని తెలిపారు. తమకు అన్ని విధాలా సహకారం అందిస్తున్న సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఏపీలో బాధ్యతతో మెలిగే ప్రతిపక్షం లేదని.. గత ఐదేళ్ల కాలంలో జగన్ ఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని విమర్శించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల తాము చాలా సఆరోగ్య శాఖను అనారోగ్య శాఖగా మార్చారని మర్ధనీయంగా పని చేశామన్నారు. తమకు ఛాలెంజింగ్ పని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అన్నారు.నేడు ఆరోగ్య శాఖలో అనేక సంస్కరణలను సీఎం చంద్రబాబు తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. రియాక్టివ్,అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని అప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి 45 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు. ముందుగానే వారి సమస్యలను గుర్తించి అవసరమైన మందులు అందిస్తున్నామని తెలిపారు. టెలిమెడిసిన్ ద్వారా ప్రజలకు ఉన్న సందేహాలను వైద్యుల ద్వారా సమాధానాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. మీడియా కూడా తమ అభివృద్ధిలోఅప్పగించిన జగన్‌కు కూడా ధన్యవాదాలు అని కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఎక్కడా ఎటువంటి సమస్య ఉన్నా... తమ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యేలా చేశారన్నారు. నేడు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. మంచి సేవలు అందుతున్నాయని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఇది తాము చెబుతున్న మాటలు కాదని.. గణాంకాలే తమ పని తీరును చెబుతున్నాయని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కులతో యువతకు భారీ ఉద్యోగ అవకాశాలు

**కర్నూలు, జూన్ 13 :** ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని ఏపీ మంత్రి టీజీ భరత్ గుప్తా వ్యాఖ్యానించారు. ఈ పార్కుల ద్వారా వేలాదిమందికి ఉద్యోగాలు దక్కుతాయని పేర్కొన్నారు. (శనివారం) మంత్రి భరత్ కర్నూల్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మీడియాతో మాట్లాడారు. 19 కంపెనీల్లో 1460 ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహించామని తెలిపారు. ఒక్కరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళా..ప్రతి మూడు నెలలకు ఒకసారి జాబ్‌మేళా నిర్వహిస్తామని మంత్రి భరత్ వివరించారు. 20 లక్షల ఉద్యో గాలు కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలో ఉద్యోగాలు సృష్టించేందుకు కష్టపడుతున్నామని



చెప్పుకొచ్చారు. ఓర్వకల్లుకు గతంలో ఎప్పుడు లేనంతగా కంపెనీలను తీసుకువస్తున్నామని తెలిపారు. రిలయన్స్, అగస్త్య కంపెనీలను కర్నూలుకు తీసుకువచ్చా మని ప్రస్తావించారు. జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీ మరో రూ.6 వేల కోట్ల పెట్టుబడిని పెడుతోందని వెల్లడించారు. సీఎం చంద్రబాబు ఆలోచనలు అమలైతే ప్రపంచంలోనే ఏపీ మొ దటి స్థానంలో ఉంటుందని ఉద్ఘాటించారు. ఇప్పటికే దేశంలోకి వచ్చే 25 శాతం పెట్టుబ డులు వస్తున్నాయని మంత్రి భరత్ పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్‌లో అంతిమ లబ్ధిదారుడు జగనే

**అమరావతి, జూన్ 13:** మద్యపాన నిషేధం చేస్తామని మద్యాన్ని పూర్తిగా ఆదాయ వనరుగా మార్చుకున్నారని గత వైసీపీ ప్రభుత్వంపై సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మద్యం కుంభకోణంలో రూ.3500 కోట్లు దోచుకొని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు గొడ్డలి పార్టీ నాయకుడు జగనే అని వ్యాఖ్యానించారు. కల్తీ మద్యం తయారు చేసి 30 వేల మంది మహిళల పుస్తెలు తెంచారని దుయ్యబట్టారు. చిన్నాన్నను చంపిన వ్యక్తికి ప్రజల ప్రాణాలు ఒక లెక్క కాదన్నారు.కల్తీ మద్యం ద్వారా దోచుకున్న సొమ్ముతో సినిమాలు, వ్యాపారాలు చేశారని మంత్రి తెలిపారు. వైసీపీ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు మద్యం రవాణా



దోపిడీ చేశారని ఆరోపించారు. డొల్ల కంపెనీల ద్వారా రవాణా ఛార్జీలు పెంచి రూ.400 కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో సురక్ష యాప్ ద్వారా నాణ్యమైన మద్యం అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రజలు గొడ్డలి పార్టీని తిరస్కరించిన విషయాన్ని గొడ్డలి పార్టీ నాయ కులు గుర్తు చేసుకోవాలని అన్నారు.

# అమరావతి నిర్మాణాలపై తప్పుడు ప్రచారం మానుకోవాలి

**అమరావతి, జూన్ 13 :** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణాలపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి మంత్రి నారాయణ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అమరావతి హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం కేంద్ర ప్రాజెక్టుల కంటే తక్కువని స్పష్టం చేశారు. హ్యాపీనెస్ట్ గృహాల నిర్మాణ వ్యయం చదరపు అడుగుకు రూ.3, 393 మాత్రమే ఖర్చు అవుతోందని వివరించారు. అమరావతిలో మంత్రి ఈరోజు (శనివారం) పర్యటించారు. అమరావతిలో కొండవీటి వాగు.. పాల వాగులపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు.అసత్య ప్రచారాలు మానుకోవాలి..కేంద్ర నివాస సముదాయాల వ్యయం చదరపు అడుగుకు రూ.3, 945 ఖర్చు చేస్తున్నట్లు మంత్రి నారాయణ వివరించారు. గెజిటెడ్ అధికారుల నివాసాల కోసం రూ.1003 కోట్లతో టెండర్ వేయగా చదరపు అడుగుకు రూ.3,684 మాత్రమే ఖర్చు



చేస్తున్నట్లు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌కి రూ.1234 కోట్లతో టెండర్ వేయగా, చదరపు అడుగుకు రూ3,945 ఖర్చు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. రాజధాని అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ ఆధ్వర్యంలో వాగులపై 43 వంతెనలు, ఎల్పీఎస్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు నిర్మాణంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వివరాలు తెలుసుకున్న తర్వాత అయినా ప్రతిపక్ష నేత అమరావతి నిర్మాణాలపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.వేగంగా 69 వంతెనల నిర్మాణ పనులు..అమరావతిలో 69 వంతెనల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వంతెనల వద్ద మట్టి, తాత్కాలిక కట్టలు తొలగించాలని అధికారులకు సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు. అవసరమైతే జేసీబీలతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఏడాది నాటికి ఎక్కువశాతం వంతెనల పనులు పూర్తి కానున్నాయని మంత్రి నారాయణ వివరించారు

# ఏపీ అభివృద్ధిని గొడ్డలి పార్టీ అడ్డుకుంటోంది.

**అమరావతి, జూన్ 13 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఆంధ్రప్రదేశ్ గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్య నిషేధ హామీని తుంగలో తొక్కి, కల్తీ మద్యంతో 30 వేల మంది ప్రాణాలను గొడ్డలి పార్టీ బలితీసుకుందని ధ్వజమెత్తారు. (శనివారం) అమరావతి వేదికగా కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. బాబాయి హంతకులను కాపాడుతూ, న్యాయం కోరిన సొంత చెల్లికే జగన్ వెన్నుపోటు పొడిచారని ఆగ్రహించారు. విద్యుత్ ఛార్జీలను 9 సార్లు పెంచి, ప్రజలపై రూ.32 వేల కోట్ల మోయలేని భారం మోపారని దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ హామీలను అటకెక్కించి ఐదేళ్లలో 4,100 మంది నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమయ్యారని విమర్శించారు.12 లక్షల మంది భవితను అంధకారం చేశారు..జీఓ నంబర్ - 117 తీసుకువచ్చి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ప్రభుత్వ స్కూళ్లను మూసివేసి, 12 లక్షల మంది భవితను అంధకారం చేశారని దుయ్యబట్టారు. బీసీల స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34శాతం నుంచి 24శాతానికి కుదించి వెనుకబడిన వర్గాలకు



తీవ్ర అన్యాయం చేసిన ఘనత జగన్‌దేనని ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీశారని ఆగ్రహించారు. 2024 ఎన్నికల్లో 94 శాతం స్థానాలతో కూటమికి చరిత్రాత్మక విజయం అందించి.. జగన్ అరాచక పాలనకు ఏపీ ప్రజలు స్వస్తి పలికారని ప్రస్తావించారు. గత ఐదేళ్ల విధ్వంసాన్ని తుడిచేస్తూ.. రెండేళ్ల కూటమి పాలనలో రాష్ట్రంలో అద్భుతమైన సంక్షేమం, ప్రగతి పథంలో ప్రయాణిస్తోందని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వ సానుకూల విధానాల వల్ల, రెండేళ్లలో దేశానికి వచ్చిన మొత్తం విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే దక్కాయని వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 65 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. రెండేళ్లలో తమ ప్రభుత్వంలో రూ. 65 వేల కోట్లని నేరుగా పేదలకు పంపిణీ చేశామని వెల్లడించారు.

21 లక్షల ఉద్యోగాలని కల్పిస్తాం..కూటమి ప్రభుత్వ తొలి సంతకంతో మెగా డీఎస్సీ ఫైలుపై ఆమోదం పొందిన తర్వాత.. 16,430 ఉపాధ్యాయ, 6,000 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేశామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మెగా డీఎస్సీపై గొడ్డలి పార్టీ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం (స్త్రీ శక్తి) ద్వారా ఇప్పటివరకు 71 కోట్ల మంది మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ.. ఇప్పటివరకు 4.26 కోట్ల సిలిండర్లను విజయవంతంగా అందజేశామని అన్నారు. 24 నెలల స్వల్ప వ్యవధిలోనే రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని వివరించారు. 21 లక్షల ఉద్యోగాల కల్పనకు పక్కా ప్రణాళిక చేస్తున్నామని తెలిపారు. జగన్ హయాంలో 85శాతం హామీలను తుంగలో తొక్కితే.. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే 90శాతం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చిందని ఉద్ఘాటించారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఏపీ అభివృద్ధిని గొడ్డలి పార్టీ అడ్డుకుంటోందని ధ్వజమెత్తారు. గొడ్డలిపార్టీ దొంగనాటకాలు ఆడుతూ మరొకసారి ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ ఎంపీ కేశినేని నానిపై కేసు నమోదు

**అమరావతి, జూన్13:** మాజీ ఎంపీ కేశినేని నా నిపై పోలీసు కేసు నమోదైంది. తనపై సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారం చేస్తు న్నారని ఎంపీ కేశినేని చిన్ని పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత ఏడాది ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో అక్రమంగా తాను లబ్ధి పొందుతున్నట్లు నాని బహిరంగ లేఖ విడుదల చేశారని చిన్ని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. బినామీ పేర్లతో ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నట్లు నాని చేసిన ఆరోపణలపై గతంలో చిన్ని లీగల్ నోటీసులు పంపారు.ఆ లీగల్ నోటీసులకు నాని రిప్లై ఇవ్వకపోగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారంటూ కేశినేని చిన్ని పటమట పోలీసులకు ఫిర్యాదు చేశారు.



ఆయన ఫిర్యాదు మేరకు పటమట పోలీసులు ఖ/ం 204, 351, 352, 353, 356, 61 దీచీా అండ్ 66, 66(జ ),66(ణ),67,72 ఐ యాక్ట్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది.

## 200 రోజులకు పైగా జైలులో ఉన్న మావోయిస్టులు - నలుగురికి బెయిల్ మంజూరు

**విజయవాడ:** గత ఏడాది అరెస్టైన నలుగురు మావోయిస్టులకు మచిలీపట్నం జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. పొడియం రెంగు అలియాస్ భీమ (ఏ1), మడకం మదన్ అలియాస్ మదనన్న (ఏ2), సోది మనీలా (ఏ3), సోది మంగి (ఏ4)లకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపీ షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.గత ఏడాది నవంబర్‌లో అరెస్టు : గత ఏడాది నవంబర్‌లో విజయవాడలోని కానూరు వద్ద ఉన్న కొత్త ఆటోనగర్‌లోని ఓ భవనంలో మావోయిస్టులు బస చేస్తున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ పోలీసులు విస్తృతస్థాయిలో తనిఖీలు జరిపారు. స్థానిక పోలీసుల సహకారంతో నలువైపుల నుంచి భవనాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ క్రమంలోనే నవంబర్ 18వ తేదీన విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి ఈ నలుగురు మావోయిస్టులను అరెస్టు చేశారు. అనంతరం వారిపై పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి వీరు నెల్లూరులోని కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు.డిఫాల్ట్ బెయిల్ కోరుతూ పిటిషన్ :



నిందితులు 200 రోజులకు పైగా జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నేపథ్యంలో డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని వారి తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ జిల్లా కోర్టులో పిటిషన్ దాఖల చేశారు. కేసు విచారణలో భాగంగా పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై కోర్టు కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసి తిరిగి పంపించిందని ఆయన వాదించారు.మావోయిస్టుల తరఫున న్యాయవాది శ్రీనివాస్ మాట్లాడుతూ నిందితులు చాలా కాలంగా జైలులో ఉన్నారని, చట్టపరంగా వారికి డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని వాదించారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ప్రభావంతో మావోయిస్టులు ఆయుధాలు వదిలి లొంగిపోతున్న పరిస్థితులు ఏర్పడ్డాయని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

# ఒడిశా ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది.

రాజకీయాలకు దూరంగా ఉం లక్షలాది మంది అర్హులైన విద్యార్థులకు మంచి అవకాశంటున్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న రాజకీయ పరిణామాలతో పాటుగా ఆయా రంగాలకు సంబంధించిన అంశాలపై స్పందిస్తున్నారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తన అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ముఖ్యంగా పలు రాష్ట్రాల్లో అమ లవుతున్న మంచి పథకాలు, ఇతర కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ వాటి ఆవశ్యకతను వివరిస్తున్నారు. మిగిలిన రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తే బావుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఏఐ మంత్రిత్వశాఖ, కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బెంగళూరుకు ప్రత్యేకంగా ఓ మంత్రిని కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాలను ప్రశంసించారు. దేశవ్యాప్తంగా ఈ విధానాలను అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు.విజయసాయిరెడ్డి తాజాగా ఏపీకి పొరుగున ఉన్న ఒడిశా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు. 'ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కేజీ నుండి పీజీ





వరకు విద్యను ఉచితంగా అందించాలన్న ఒడిశా నిర్ణయం స్వాగతించదగిన నిర్ణయం. ఇది లక్షలాది మంది అర్హులైన విద్యార్థులకు మంచి అవకాశం. ప్రతిభకు, అవకాశానికి ఆర్థిక స్థోమత ఎప్పుడూ అడ్డుగా నిలవకూడదు. ఇతర రాష్ట్రాలు కూడా దీనిని అనుసరించాలి' అని విజయసాయిరెడ్డి సలహా ఇచ్చారు.'ట్రంప్ వలస విధానాల (ఇమ్మిగ్రేషన్ పాలసీ) కారణంగా, అమెరికా నుంచి భారీ స్థాయి లో భారత్‌కు వలసలు పెరుగుతున్నాయి. భారతదేశంలో తెలివైన, ప్రతిభావంతులైన వారికి ఆవిష్కరణ, పరిశోధన, వ్యవస్థా పకతను ప్రోత్సహించే ఒక వ్యవస్థ అవస రం. గౌరవనీయ ప్రధానమంత్రి, కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ గారికి ఇది నా విజ్ఞప్తి. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తిరిగి వస్తున్నవారిలో ప్రతిభను వినియోగి ంచుకునేలా చూడాలి' అంటూ ట్వీట్ చేశారు.'ఆంధ్రప్రదేశ్ కొత్త ఏవియేషన్ పాలసీ సాధ్యాసాధ్యాలపై అంచనా అవస రం ఉంది. ఇప్పటికే ఉన్న 6 విమా నాశ్రయాలకు అదనంగా మరో 9 కొత్త విమానాశ్రయాల కోసం ప్రతిపాదించారు. కొత్త విమానాశ్రయాల కోసం వేల కోట్ల రూపాయలు కేటాయించే ముందు.. ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలను విస్తరించి, ఆధునీకరించడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయని గమనిస్తే మంచిది' అని విజయసాయిరెడ్డి హితవు పలికారు

# ఆర్థిక, సాంస్కృతిక సంబంధాల బలోపేతమే లక్ష్యం' – ఫ్రాన్స్, స్లోవేకియా పర్యటనకు ప్రధాని మోదీ



**న్యూ ఢిల్లీ :** ఐరోపా దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే దిశగా శనివారం ప్రధా నమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనకు బయలుదేరారు. వారం రోజుల పాటు , స్లోవేకియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన లో రెండు దేశాలతో ఉన్న వ్యూహాత్మక, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్, స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో ఆహ్వానం మేరు ఈ దేశాలు పర్యటించనున్నారు. పర్యటనలో భాగం గా మొదటిగా ప్రధాని మోదీ, ఫ్రాన్స్‌లోని నీస్ నగరాన్ని సందర్శించి అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్?తో సమావేశం కానున్నారు. ఈ భేటీలో భారత్--ఫ్రాన్స్ సంబంధాల మొత్తం పరిధిని సమీక్షించనున్నారు. తన ప్రయాణానికి ముందు విడుదల చేసిన ప్రకటనలో మోదీ, ఫ్రాన్స్ భారత్ వ్యూహాత్మక దృష్టిలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న సంబంధాలు గతంలో మరింత బలపడినట్లు ఆయన తెలిపారు. ఇటీవల ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో భారత్ పర్యటన చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇరుదేశాలు 'స్పెషల్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్' దశకు చేరుకు న్నాయని ఆయన అన్నారు.'భారత్ ఇన్నో వేట్స్' ప్రారంభం-స్టార్టప్‌లకు గ్లోబల్ వేదికజూన్ 14న ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమాన్యుయేల్ మెక్రాన్?తో కలిసి 'భారత్ ఇన్నోవేట్స్' కార్యక్రమాన్ని ప్రారం భించనున్నట్లు ప్రధాని తెలిపారు. భారత్--ఫ్రాన్స్ ఇన్నోవేషన్ సంవత్సరానికి అనుగుణంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ వేదిక ద్వారా భారత్‌లోని అత్యుత్తమ స్టార్టప్‌లకు అంతర్జాతీయ పెట్టుబడిదారులతో నేరుగా అనుసంధానం కల్పించబడుతుంది. భారత ఉన్నత విద్యా వ్యవస్థ నుంచి వెలువడుతున్న ఆవిష్కరణలను ప్రపంచ మార్కెట్‌కు తీసుకెళ్లే ప్రధాన వేదికగా ఇది మారనుందని ఆయన అన్నారు.భారత్-ఈయూ వాణిజ్య ఒప్పందంపై వేగంభారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై చర్చలు మరింత వేగం పుంజుకోనున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. స్లోవేకియా ఈయూలో కీలక సభ్యదేశంగా ఉండటంతో ఈ పర్యటన వ్యూహాత్మకంగా మరింత ప్రాధాన్యం సంతరించు్కుంటుందని తెలిపారు. భారత్-ఈయూ మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ చర్చలు కొనసాగుతాయని ఆయన చెప్పారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత వంటి రంగాల్లో సహకారం మరింత విస్తరించనున్నట్లు సంకేతాలు ఇచ్చారు. వివాటెక్ 2026లో భారత్ హవాఫ్రాన్స్ పర్యటన చివరి దశలో పారిస్‌లో జరగనున్న వివాటెక్ 2026 కార్యక్రమంలో కూడా ప్రధాని పాల్గొననున్నారు. ఇది యూరప్‌లో అతిపెద్ద టెక్నాలజీ, ఇన్నోవేషన్ సమావేశంగా గుర్తింపు పొందింది. ఈసారి భారత్‌కు అతిపెద్ద జాతీయ పెవిలియన్ లభించడం దేశ స్టార్టప్ ఎకోసిస్టమ్‌కు అంతర్జాతీయ గుర్తింపు పెరుగుతోందని సూచిస్తుందని మోదీ తెలిపారు. భారత్--యూరప్ ఇన్నోవేషన్ భాగస్వామ్యానికి ఇది కొత్త దిశను ఇస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే పారిస్‌లో నివసిస్తున్న భారతీయ కమ్యూనిటీ సభ్యులతో సమావేశం కావాలని తాను ఎదురుచూస్తున్నట్లు ప్రధాని చెప్పారు. వారు రెండు దేశాల మధ్య సాంస్కృతిక, సామాజిక వారధిగా పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.స్లోవేకియాలో చారిత్రక తొలి పర్యటనఫ్రాన్స్ అనంతరం ప్రధాని మోదీ జూన్ 14-15 తేదీల్లో స్లోవేకియా రిపబ్లిక్‌కు రాష్ట్ర పర్యటన చేయనున్నారు. 1993లో ఆ దేశానికి తొలి భారత ప్రధాని కావడం ఈ పర్యటన ప్రత్యేకత. అక్కడ అధ్యక్షుడు పీటర్ పెల్లెగ్రిని, అలాగే ప్రధాని రాబర్ట్ ఫికోతో మోదీ చర్చలు జరపనున్నారు. స్లోవేకియా వ్యాపార నాయకులతో కూడా సమావేశం కానున్నారు.జీ7 సదస్సులో భారత్ స్వరంస్లోవేకియా పర్యటన అనంతరం ప్రధాని మోదీ ఫ్రాన్స్‌లోని ఇవియాన్‌లో జూన్ 16, 17 తేదీల్లో జరగనున్న జీ7 శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నారు. భారత్‌కు వరుసగా ఎనిమిదోసారి ఆహ్వానం లభించడం దేశానికి లభిస్తున్న అంతర్జాతీయ విశ్వాసానికి నిదర్శనమని ప్రధాని మోదీ తెలిపారు. భారత్ పెరుగుతున్న గ్లోబల్ ప్రొఫైల్, ఆర్థిక శక్తి, డిప్లొమాటిక్ ప్రభావం ఈ ఆహ్వానాల ద్వారా స్పష్టమవుతోందని ఆయన అన్నారు. జీ7 సదస్సులో భారత్ తన స్వరం మాత్రమే కాదు, గ్లోబల్ సౌత్ ఆశయాలకు కూడా ప్రతినిధిగా నిలుస్తుందని అని మోదీ పేర్కొన్నారు. ప్రపంచ దక్షిణ భాగంలోని దేశాలు ఎదుర్కొంటున్న అభివృద్ధి సవాళ్లను అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్లడం భారత్ బాధ్యతగా భావిస్తోందని ఆయన తెలిపారు.

# అభిషేక్ నా కొడుకు లాంటివాడు.. కల్యాణ్ బెనర్జీ యూటర్న్



**కోల్‌కతా:** టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎవరికీ గౌరవం ఇవ్వడం లేదని, ఆయన కావాలో, తాను కావాలో తేల్చుకోండంటూ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అల్టిమేటం ఇచ్చిన ఆ పార్టీ ఎంపీ కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు యూటర్న్ తీసుకున్నారు. 'అభిషేక్ నా కొడుకుతో సమానం. పిల్లలు ఏదైనా తప్పు చేస్తే క్షమించే గుణం తండ్రికి ఉంటుంది' అని అన్నారు.సంతకాల ఫోర్జరీ కోసులో అభిషేక్ తరపున కల్యాణ్ బెనర్జీ వాదిస్తున్నారు. ఈ కేసులో అరెస్టు నుంచి అభిషేక్ బెనర్జీకి హైకోర్టు తాత్కాలిక రక్షణ ఇచ్చింది. అయితే ఈ కేసులో కల్యాణ్ బెనర్జీ స్థానంలో మరొక లాయర్ వచ్చి చేరడం ఆయన ఆగ్రహానికి కారణమైంది. అభిషేక్ అహంకారిగా మారిపోయాడని, ఎవరినీ గౌరవించడం లేదని, అభిషేక్ లేకుండా పార్టీ నడవదని మమతా బెనర్జీ భావిస్తే తాను పార్టీ నుంచి తప్పుకుంటానని ఆయన హెచ్చరించారు. దీనిపై అభిషేక్ ఆచితూచి స్పందించారు. కల్యాణ్ బెనర్జీ తనకంటే పెద్దవారని, ఆయన తన అభిప్రాయాలను చెప్పడంలో తప్పులేదని, చిన్నప్పటి నుంచి తనను ఆయన చూశారని, ఆయన గురించి తాను ఏమీ మాట్లాడలేనని అన్నారు. ఈ క్రమంలో అభిషేక్ తన కుమారుడి లాంటివాడని కల్యాణ్ బెనర్జీ ప్రకటించడంతో టీఎంసీ అధినాయకత్వం ఊపరి పీల్చుకుంది.టీఎంసీ విలీనం, తిరుగుబాట్లపై...కాగా, కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం కానుందంటూ కొందరు చేస్తున్న ఊహాగానాలను కల్యాణ్ బెనర్జీ శనివారంనాడు తోసిపుచ్చారు. కాంగ్రెస్‌లో టీఎంసీ కలవబోవడం లేదని చెప్పారు. రెబల్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌ను కలుస్తారంటూ వస్తున్న వార్తలపై సూచిగా స్పందించారు. 'వాళ్లు ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చు. బీజేపీ గొడుకు కింద పనిచేయాలనుకుంటున్నారు. ఇదంతా ఓ కుట్ర. నియోజకవర్గాల అభివృద్ధి కోసమే బీజేపీతో పనిచేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు. తమ నియోజకవర్గాలకు ఒక్కసారి కూడా వెళ్లని వాళ్లు ప్రజలకు చేసేదేముంటుంది? బెంగాల్‌లో ప్రజాస్వామ్యం పీకనొక్కేసారు. గత నెలరోజుల్లో ఎలాంటి అభివృద్ధి చేశారు? మమ్మల్ని బీజేపీ వేధిస్తోంది, పోలీసులు వేధిస్తున్నారు.

# అభిషేక్ నివాసంలో పోలీసుల అర్ధరాత్రి తనిఖీలు




కోల్‌కతా: తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ నివాసంలో పోలీసులు శుక్రవారం రాత్రి తనిఖీలు చేపట్టారు. అభిషేక్ బెనర్జీ వ్యక్తిగత సహాయకుడు సుమిత్ రాయ్ కోసం గాలిస్తున్న పోలీసులు కాళీఘాట్‌లోని అభిషేక్ నివాసానికి వెళ్లి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించినట్టు టీఎంసీ వర్గాలు తెలిపాయి. సోదాల అనంతరం పోలీస్ టీమ్ అక్కడి నుంచి వెళ్లిపోయింది. విషయం తెలిసిన పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ అక్కడకు చేరుకున్నారు.ఎన్నికల్లో పార్టీ టిక్కెట్లు ఆశచూపి కొందరి నుంచి సుమిత్ రాయ్ డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలకు సంబంధించి కోల్‌కతా పోలీసులు ఈ సోదాలు జరిపినట్టు చెబుతున్నారు. పోలీసుల తనిఖీలపై అభిషేక్ బెనర్జీ మండిపడ్డారు. పోలీసులు వచ్చినప్పుడు తన ఇంటికి తాళం వేసి ఉందని, తాళాలు పగులగొట్టి మరీ సోదాలు జరిపారని చెప్పారు. 'నా ఇల్లు మొత్తం గాలించారు. ఆయనను (సుమిత్ రాయ్) నేను దాచిపెట్టానో లేదో దర్యాప్తు ఏజెన్సీని అడగండి' అని మీడియాతో మాట్లాడుతూ అన్నారు.సీఐడీ నోటీసుదీనికి ముందు శుక్రవారంనాడు అభిషేక్ బెనర్జీకి సీఐడీ నోటీసులు ఇచ్చింది. ఎన్నికల ప్రచారంలో రెచ్చగొట్టే ప్రకటనలు చేసిన ఆరోపణలపై జూన్ 16న తమ ముందు హాజరుకావాలని ఆ నోటీసులో పేర్కొంది. నేరుగా నోటీసులు అందజేసేందుకు అభిషేక్ నివాసానికి సీఐడీ టీమ్ వెళ్లింది. అయితే ఆ సమయంలో ఆయన అక్కడ లేకపోవడంతో సుమారు రెండు గంటల వేచి చూసిన అధికారులు కార్యాలయంలోని ఉద్యోగులకు నోటీసు అందజేసి వెళ్లిపోయారు. అభిషేక్ వ్యాఖ్యలపై బాగుయాటి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు కావడంతో సైబర్ క్రైమ్ పోలీసులు తొలుత విచారణ జరిపారు. అనంతరం కేసును సీఐడీకి అప్పగించారు.

# నీట్ అభ్యర్థులకు అలర్ట్- జూన్ 21న ఎగ్జామ్- నిమిషం లేటైనా నో ఎంట్రీ



**న్యూ ఢిల్లీ :** వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్ రీ-ఎగ్జామ్ 2026కు ఏర్పాట్లు పూర్త య్యాయి. జూన్ 21న (ఆదివారం) జరగనున్న ఈ పరీక్షకు ముందు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అభ్యర్థుల కోసం పరీక్ష రోజున పాటించాల్సిన టైమ్ లైన్‌ను విడుదల చేసింది. పరీక్షా కేంద్రా లకు ముందుగానే చేరుకోవాలని, అడ్మిట్ కార్డులో పేర్కొన్న సమయాలను సూచించింది.వెల్లడించిన వివరా ల ప్రకారం, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల ప్రవేశం, భద్రతా తనిఖీలు ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతాయి. పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా తనిఖీలకు సమయం పట్టవచ్చని, చివరి నిమిషంలో కాకుండా ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించింది. మధ్యాహ్నం 1:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లు మూసివేస్తారు. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అభ్యర్థులను అనుమతించబోమని స్పష్టం చేసింది. అలాగే మధ్యాహ్నం 1:40 గంటలలోపు ప్రతి అభ్యర్థి తనకు కేటాయించిన పరీక్షా హాలులోకి చేరుకోవాల్సి ఉంటుంది. ట్రాఫిక్, వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రయాణాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని చీూా సూచించింది.పరీక్ష ప్రారంభానికి ముందు ప్రక్రియ ఇదేపరీక్ష ప్రారంభానికి ముందు మధ్యాహ్నం 1:55 గంటలకు అభ్యర్థులకు టెస్ట్ బుక్‌లెట్లు అంద జేస్తారు. ఈ సమయంలో బుక్‌లెట్ కోడ్, పేజీల సంఖ్య, ఇతర వివరాలను పరిశీలించుకునే అవకాశం ఉంటుంది. ఏవైనా సాంకేతిక లోపాలు లేదా పేజీల సమస్యలు ఉంటే వెంటనే ఇన్విజిలేటర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమై సాయంత్రం 5:15 గంటలకు ముగుస్తుంది. అయితే నిబంధనల ప్రకారం అదనపు సమయానికి అర్హత కలిగిన 'బెంచ్‌మార్క్ వైకల్యాలున్న వ్యక్తులు' సాయంత్రం 6:20 గంటల వరకు పరీక్ష రాసేందుకు అనుమతి ఉంటుంది.రఫ్ వర్క్ కోసం నాలుగు పేజీలుఈసారి అభ్యర్థులకు మరో కీలక వెసులుబాటు కల్పించింది. గతంలో రెండు పేజీలు మాత్రమే ఇచ్చిన రఫ్ వర్క్ పేజీల సంఖ్యను నాలుగుకు పెంచింది. భౌతికశాస్త్రం, రసాయనశాస్త్రం, జీవశాస్త్రం విభాగాల్లో గణనలు చేయడం, రేఖాచిత్రాలు గీయడం, నోట్స్ రాసుకోవడం వంటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో విద్యార్థులు ప్రశ్నలను మరింత సౌకర్యవంతంగా పరిష్కరించే అవకాశం ఉంటుంది.వదంతులను నమ్మొద్దుపరీక్షకు సంబంధించి సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చే వదంతులు, తప్పుడు సందేశాలను నమ్మవద్దని చీూా హెచ్చరించింది. కేవలం అధికారిక ప్రకటనలు, అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న సమాచారాన్నే విశ్వసించాలని సూచించింది. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డు, చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాన్ని వెంట తీసుకెళ్లాలని తెలిపింది. పరీక్షా కేంద్రంలో అమల్లో ఉన్న మార్గదర్శకాలను పాటిస్తూ, ప్రశాంతమైన మనస్సుతో పరీక్ష రాయాలని, సమయ నిర్వహణపై దృష్టి సారించాలని చీూా అభ్యర్థులకు సూచించింది.

# రక్షణ భద్రతలో ప్రపంచంలోని అగ్రదేశాల సరసన చేరిన భారత్



**న్యూ ఢిల్లీ :** భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (ఐ=ఐూ) సరికొత్త రికార్డు సృష్టించింది. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ రెండు రోజుల్లో వరుసగా మూడు కీలక క్షిపణి పరీక్షలను విజయవంతంగా నిర్వహించింది. ఈ పరీక్షలు జూన్ 10, 11 తేదీల్లో మల్టీ లేయర్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థను ప్రయో గించింది. ఖండాతర బాలిస్టిక్ క్షిపణులను అడు ్డకునే సామర్థ్యం వీటికి ఉంది. అత్యాధునిక రక్షణ సాంకేతికతలో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పాయి.ఈ పరీక్షల్లో ప్రధానంగా బహుళ స్థాయి బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ (దీవీఐ) వ్యవస్థను విజయవం తంగా ప్రదర్శించారు. శత్రు క్షిపణులను గుర్తించి, వాటిని గమ్యానికి చేరకముందే అడ్డుకునే సామర్థ్యాన్ని ఈ వ్యవస్థ చూపించింది. పరీక్ష సమయంలో ఇంటర్‌సెప్టర్ క్షిపణులు తమ లక్ష్యాలను అత్యంత ఖచ్చితత్వంతో గుర్తిం చి విజయవంతంగా ధ్వంసం చేశాయి. ఆధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసిన ఈ వ్యవస్థ, మారుతున్న భద్రతా సవాళ్లను ఎదుర్కొనేలా రూపుదిద్దుకుంది.నావల్ యాంటీ-షిప్ మిసైల్ తొలి ప్రయోగం సక్సెస్‌మరో కీలక ఘట్టంగా, నావల్ యాంటీ-షిప్ మిస్సైల్-మీడియం రేంజ్ (చీూావీ-వీ=) తొలి ఫ్లైట్ టెస్ట్‌ను కూడా డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి మధ్యస్థాయి దూరంలో శత్రు నౌకలను లక్ష్యంగా చేసుకుని సమర్థవంతంగా దాడి చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. భారత నౌకాదళానికి ఇది అత్యాధునిక దాడి సామర్థ్యా న్ని అందించనుందని రక్షణ నిపుణులు భావిస్తున్నారు. సముద్ర భద్రతను మరింత బలపరచడంలో ఈ మిసైల్ కీలక పాత్ర పోషించ నుంది. దేశ సాంకేతికతకు పెద్దపీట వేసిన ఈ రక్షణ వ్యవస్థలన్నింటినీ స్వదేశీ సాంకేతికతతోనే తయారు చేశారు.ఈ విజయవంతమైన పరీక్షల ద్వారా భారత్ తన వ్యూహాత్మక రక్షణ సామర్థ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందని రక్షణ శాఖ స్పష్టం చేసింది. రెండు రోజుల్లో మూడు వరుస పరీక్షలు నిర్వహించడం ద్వారా డీఆర్‌డీఓ తన సాంకేతిక సామర్థ్యాన్ని నిరూపించిందని తెలిపింది. బహుళ స్థాయి రక్షణ వ్యవస్థలతో పాటు సముద్ర లక్ష్యాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని కూడా ఒకేసారి పరీక్షించడం విశేషంగా నిలిచిందని పేర్కొంది. భారత్ ఇప్పుడు ఇంటర్‌కాంటినెంటల్ బాలిస్టిక్ మిసైల్ ) స్థాయి ముప్పులను ఎదుర్కొనే సామర్థ్యం ఉన్న దేశాల సరసన చేరిందని తెలిపింది.రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసలుఈ విజయాలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్ డీఆర్‌డీఓ బృందాన్ని అభినందించారు. దేశ భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా ఈ పరీక్షలు కీలక మైలురాయిగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక తతో అభివృద్ధి చేసిన వ్యవస్థలు భవిష్యత్ ముప్పు లను ఎదుర్కొనేందుకు భారత్‌ను మరింత సిద్ధం గా ఉంచుతాయని ఆయన అన్నారు. బహుళ స్థాయి బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ సామర్థ్యం విజయవంతంగా ప్రదర్శించినట్లు ఆయన వివరించారు.భారత్ వ్యూహాత్మక శక్తికి కొత్త బలంఈ విజయవంతమైన పరీక్షల్లో డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలతో పాటు రక్షణ పరిశ్రమ భాగస్వాముల సహకారం కీలక ఎవివరించారు.భారత్ వ్యూహాత్మక శక్తికి కొత్త బల ాత్ర పోషించింది. సాంకేతిక అవివరించారు.భారత్ వ్యూహాత్మక శక్తికి కొత్త బల భివృద్ధి, రూపకల్పన, పరీక్షా ప్రక్రియల్లో సమన్వయం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అధికారులు తెలిపారు. డీఆర్‌డీఓ ఛైర్మన్ రాజేశ్ కుమార్ సింగ్ కూడా ఈ పరీక్షలను సమీక్షించి బృందాన్ని అభినందించారు. ఈ పరీక్షల విజయంతో భారత్ రక్షణ రంగంలో మరింత బలమైన స్థితికి చేరుకుంది. అంతర్జాతీయ స్థాయిలో అత్యాధునిక క్షిపణి రక్షణ వ్యవస్థలను కలిగిన కొన్ని దేశాల జాబితాలో భారత్ స్థానం మరింత బలపడింది. సముద్ర భద్రత, వాయు రక్షణ, బాలిస్టిక్ మిసైల్ డిఫెన్స్ వంటి అన్ని కీలక రంగాల్లో ఒకేసారి పురోగతి సాధించడం దేశ వ్యూహాత్మక శక్తికి కొత్త ఊతమిచ్చింది.

# స్పీకర్ వద్దకు రెబల్ ఎంపీలు.. అధిష్ఠానం అప్రమత్తం.!




తృణమూల్ కాంగ్రెస్‌లో నెలకున్న అంతర్గత సంక్షోభం మరింత ముదురుతోంది. ఆ పార్టీకి చెందిన 19 మంది లోక్‌సభ సభ్యులు తమదే అసలైన టీఎంసీ వర్గమని ప్రకటిస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి గుర్తింపు కోరేందుకు సిద్ధమౌతున్నారు. పార్టీ అంతర్గత విభేదాలు తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో ఈ పరిణామం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది.ఈ తిరుగుబాటు వర్గానికి నాయ కత్వం వహిస్తున్న కూచ్ బెహార్ ఎంపీ జగదీశ్ చంద్ర బర్మా బసునియా ఇప్పటికే స్పీకర్‌కు వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. టీఎంసీ లోక్‌సభ సభ్యుల్లో తమకు మూడో వంతు మద్దతుందని వాదిస్తున్న తిరుగుబాటు వర్గం.. తమ బృందాన్నే అసలైన టీఎంసీగా గుర్తించాలని సభాపతిని కోరనున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో ఎన్‌డీఏకు మద్దతిచ్చే అవకా శాలపైనా చర్చలు జోరందుకున్నాయి. అయితే.. తిరుగుబాటు ఎంపీల వాదనకు చట్టపరమైన బలం లేదని పలువురు టీఎంసీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం కూడా ఈ వాదన సరైంది కాదన్నారు. 91వ రాజ్యాంగ సవరణ ప్రకారం, శాసనసభ లేదా పార్లమెంటులో విడిపోతూ ప్రత్యేక వర్గంగా ఏర్పడి గుర్తింపు పొందే అవ కాశం లేదని వారు పేర్కొన్నారు. ప్రస్తుతం.. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం కనీసం మూడింట రెండొంతుల మంది సభ్యు లు మరో రాజకీయ పార్టీలో విలీనమైనప్పుడే అనర్హత నుంచి రక్షణ లభిస్తుందని పలువురు విశ్లేషకులు చెబుతున్నారు.మరోవైపు.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలపై టీఎంసీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

# యుద్ధం ముగించే సమయం ఆసన్నమైంది



**ఇరాన్:** కొనసాగుతున్న ఉద్రిక్తతలకు త్వరలోనే తెరపడే అవకాశం కనిపిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కేవలం మరికొన్ని రోజుల్లోనే కుదిరే అవకాశం ఉందని ఆయనకు తెలిపినట్లు యాక్సియోస్ కథనం వెల్లడించింది. 'ఇది మంచి ఒప్పందం.. యుద్ధాన్ని ముగించే సమయం వచ్చేసింది' అని నెతన్యాహుకు ట్రంప్ చెప్పినట్లు సమాచారం.అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు తుదిదశకు చేరుకున్నాయని ఇరుదేశాల అధికారులు చెబుతున్నారు. గతంలో ఇరాన్‌లో పాలన మార్పే లక్ష్యమని వాదించిన నెతన్యాహు.. ఇప్పుడు ట్రంప్ ముందుకు తీసుకెళుతున్న ఒప్పందాన్ని అడ్డుకోలేమనే అభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# భారత ఆర్మీ నూతన చీఫ్‌గా ధీరజ్ సేత్ ఈ నెల 30న బాధ్యతల స్వీకారం



**న్యూ ఢిల్లీ :** భారత సైన్యం లో అత్యున్నత పదవి అయిన ఆర్మీ చీఫ్ గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియమితులయ్యారు. ప్రస్తుత సైన్యాధిపతి జన రల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో 2026 జూన్ 30 నుంచి ధీరజ్ సేథ్ భారత సైన్యాధిపతిగా బాధ్యతలు స్వీకరించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారికంగా ప్రకటించింది. రాష్ట్రపతి ఆమోదంతో ఈ నియామకం జరిగినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆయన పదవీకాలం ఆగస్టు 31 2028 వరకు కొనసాగనుంది.ప్రస్తుతం ఆర్మీ వైస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న ధీరజ్ సేథ్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల సుదీర్ఘ సైనిక సేవా అనుభవం ఉంది. ఖడక్‌వాస్లాలోని జాతీయ రక్షణ అకాడమీ పూర్వ విద్యార్థి అయిన ఆయన 1986లో ఆర్మర్డ్ కార్ప్స్ అధికారిగా భారత సైన్యంలో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక కమాండ్, స్టాఫ్, వ్యూహాత్మక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు. సైనిక విద్యలోనూ ఆయనకు విశేష అనుభవం ఉంది. ఫ్రాన్స్‌లోని పారిస్ మిలిటరీ కాలేజీలో డిఫెన్స్ సర్వీసెస్ కమాండ్ అండ్ జనరల్ స్టాఫ్ కోర్సు పూర్తిచేశారు. అదేవిధంగా అమెరికాలోని కాలిఫోర్నియాలో ఉన్న నావల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కూల్‌లో ఇంటర్నేషనల్ డిఫెన్స్ అక్విజిషన్ మేనేజ్‌మెంట్ కోర్సులో శిక్షణ పొందారు. ధీరజ్ సేథ్ ఎడారి ప్రాంతాల్లో సాయుధ రెజిమెంట్‌కు, అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో సాయుధ బ్రిగేడ్‌కు నాయకత్వం వహించారు. జమ్మూ-కాశ్మీర్‌లో తిరుగుబాటు నిరోధక దళానికి కమాండర్‌గా సేవలందించారు. అనంతరం సుదర్శన్ చక్ర కార్ప్స్‌కు నాయకత్వం వహించి ఢిల్లీ ఏరియా జనరల్ ఆఫీసర్ కమాండింగ్‌గా కీలక జాతీయ, అంతర్జాతీయ కార్యక్రమాలను పర్యవేక్షించారు. అనంతరం పశ్చిమ సరిహద్దు వెంబడి నిర్వహించిన త్రివిధ దళాల సంయుక్త విన్యాసాలను సమన్వయం చేశారు. అంగోలాలోని ఐక్యరాజ్యసమితి శాంతి భద్రతా మిషన్‌లోనూ ఆయన సేవలందించారు.


EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL-MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com